సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,6 ఫిబ్రవరి 2025
8 పేజీలు


## యువత క్రీడలలో రాణించి జిల్లాకు
# కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జనవరి 27 నుంచి 30వ వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో నిర్వహించిన ఎస్.బి.కె.ఎఫ్ 11వ జాతీయ ఆటల పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన రామాయణం దుర్గారావు గోల్డ్, కాంస్య మెడల్స్ ను సాధించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని రామాయణం దుర్గారావు కలిసి షటిల్ బ్యాడ్మింటన్‌లో డబుల్స్ విభాగంలో స్వర్ణం, సింగిల్స్‌లో కాంస్య పతకాలు గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామాయణం దుర్గారావును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. దుర్గారావును స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని

- తరువాయి 2లో..

## సచివాలయాల సిబ్బంది విధులను
# పర్యవేక్షించాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి కేటాయించిన విధులనుసంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలనిజిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యంపిడివోలు, డిపివో,ఈవోపిఆర్డిలు, ఐసిడిఎస్ సిడిపివోలు, సంబంధిత అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారాచేపట్టిన అంశాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షచేశారు. ఈసమీక్షలో సచివాలయాల సిబ్బంది గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్,ఆధార్ కిట్స్ పనితీరు, చంటి పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియ, ప్రభుత్వ ఆస్తుల స్వాధీన నివేదిక, తప్పిపోయిన పౌరులను సర్వేద్వారా గుర్తించడం, స్కూలు మరుగుదొడ్ల తనిఖీలు ,ఎంఎస్ఎంఇ సర్వే, జిఎస్ డబ్ల్యుఎస్ హాజరు, 18సంవత్సరాలు వయస్సుగల ఎన్విరాల్‌మెంట్, ఎంఎస్ఎంఇ విద్యుత్ శాఖకు సంబంధించిన నివేదికలు తదితర అంశాలపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ,వార్డ్ సచివాలయాలు ద్వారా చేపట్టే పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామ,వార్డు సచివాలయాలకు సంబంధించిన నివేదికలను టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఏరోజుకారోజు రిపోర్టును, తనిఖీలు చేసిన ఫొటోలు క్యాప్షన్‌తో సహా నివేదికను అందజేయాలని జిల్లా

- తరువాయి 2లో..

## వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి వారి
# రథయాత్ర

**- ఆగిరపల్లిని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది : మంత్రి 'కొలుసు'**



**ఆగిరపలి,మేజర్‌న్యూస్:** ఆగిరపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి రథ యాత్ర మొదటిగా ఆగిరపల్లి పెదకటాయం సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం రథ యాత్రను ప్రారంభించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. ఈ యాత్ర పెదకటాయం సెంటర్ నుండి స్టేటుబ్యాంక్ వీధి చిన కటాయం మీదగా 4 మాడ వీధుల్లో గ్రామ పురవీధుల్లో సాగిన యాత్రకు పెద్ద ఎత్తున భక్తుల మొక్కులు తీర్చుకొంటూ స్వామికి పూజలు టెంకాయలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిని చాటారు, గ్రామ ప్రముఖ వీధులగుండా సాగి చివరిగా బస్ స్టాండ్ సెంటర్లో గల రథ శాలకు చేరుకంది ఉదయం 8 గంటలనుండి చివరి వరకు నిర్విరామముగా రథాన్నిలాగి భక్తులకు ఉత్సాహాన్ని నింపిన మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి. మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా అందరి సహకారంతో జరిగాయన్నారు,స్వామివారి రథయాత్ర ఉత్సవాలకు ఉదయం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి

- తరువాయి 2లో..

## ఏసిబి వలలో ఏలూరు
# ఫుడ్ ఇన్స్పెక్టర్,అటెండర్

**- 15వేలు లంచం తీసుకుంటుండగా వలపన్ని అరెస్టు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్న ఎసిబి అధికారులు. పోలిసుల అదుపులో ఫుడ్ఇన్స్పెక్టర్ కావ్య రెడ్డి, అటెండర్ పుల్లారావు గోలిసోడా తయారు చేసే వ్యాపారి నుంచి 15వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి కాట్లంపూడి గ్రామానికి చెందిన నంబూరి సాయి గోకుల్ స్థానికంగా గోలి సోడా కంపెనీని నిర్వహిస్తున్నారు. అతని వద్ద కల్తీ సోడాలు అమ్ముతున్నట్లు గుర్తించామని చెప్పి 25వేలు డిమాండ్ చేసిన ఆహార భద్రతా నియంత్రణ అధికారి ఆమె సహాయకుడు. లంచం ఇచ్చిన సమయంలో పట్టుకున్న ఏసీబీ అధికారులు. 20వేల నగదు అధికారికి 2వేల నగదు సహాయకునికి డిమాండ్‌చేశారని,ఏలూరు ఆహారభద్రతనియంత్రణ అధికారి దొండపూడి కావ్య రెడ్డి,ఆమె సహాయకుడు పుల్లారావులను

- తరువాయి 2లో..



# మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్ భవనాలు నిర్మించాలి..

**- మండలి చైర్మన్ మోషేన్ రాజును కోరిన అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** మార్కెట్ యార్డులోనే జిల్లాకలెక్టరేట్ పర్మినెంట్ భవనాలు నిర్మించేలా కృషి చెయ్యాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరారు. జిల్లా కలెక్టరేట్ స్థల మార్పు ప్రచారంపై బుధవారం అఖిల పక్ష నేతలు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎంజిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ మాట్లాడుతూ గతప్రభుత్వ

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్
# విజయానికి కృషి చేయాలి

**- షరీఫ్,నాయకర్,కొత్తపల్లి**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఈనెల 26వ తేదీన జరగబోవు ఉభయ గోదావరి జిల్లాల, ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా, పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ విజంతో గెలిపించాలని కూటమి నాయకులు ఎంఏ షరీఫ్,బొమ్మిడి నాయకర్, కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు పిలుపునిచ్చారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి,బుధవారం నర్సాపురం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో,టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన కూటమి పార్టీల, విస్తృత స్థాయి సమావేశం

- తరువాయి 2లో..

# ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి : సిపిఐ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు 27వ డివిజన్ నందు ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,బి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు సొంత ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ళు పేరిట ఆర్భాటంగా ఊర్లు నిర్మిస్తున్నామని చెబుతూ పేదలకు కేవలం సెంటు భూమి మాత్రమే ఇవ్వడం దారుణమని విమర్శించారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన జరిగే కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే అర్జీలు అందించే కార్యక్రమంలో లబ్ధిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి నాయకులు గొర్లి స్వాతి,బి.శ్రీదేవి,ఆది నారాయణ, రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో ఏలూరు ఫుడ్ ఇన్స్పెక్టర్,అటెండర్

మొదటిపేజి తరువాయి

అరెస్టు చేసామని ఏసిబి డిఎస్పి వి సుబ్బరాజు తెలిపారు.వారి వద్ద నుండి 22వేల రూపాయల నగదుతో పాటు కారులో ఆరు కట్టలుగా కట్టి ఉంచిన 87వేల రూపాయలు కూడా స్వాధీనం చేసుకున్నామని ,మొత్తంగా లక్ష తొమ్మిది వేల రూపాయలు వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలి

మొదటిపేజి తరువాయి

నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ , రాష్ట్ర మైనారిటీ సలహాదారు ఎం.ఎ.షరీఫ్,రాష్ట్ర కాపు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎన్నికల అబ్జర్వర్ గుత్తుల సాయి, సూర్యనారాయణ రాజు,జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ బిజెపి నాయకులు పులపర్తి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధికి దూరంగా నిలిచిందని, క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి వై సి పి ప్రభుత్వం కారణమని అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యకార సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మైల వసంతరావు, పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు, టిడిపి, జనసేన పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు,నర్సాపురం మండలం అధ్యక్షులు వాతాడి ఉమ,ఆకన చంద్రశేఖర్, మొగల్తూరు మండలం అధ్యక్షులు గుబ్బల నాగరాజు,కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న నీతి అయోగ్ కేంద్ర సహాయ మంత్రి



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట స్వామివారి దర్శనార్థం నీతి అయోగ్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ వి.కె.సరస్వత్ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారి సన్నిధి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు అర్చకులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ వి.కె సరస్వత్ శ్రీస్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పేద పండితులు వేదఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావు శ్రీస్వామివారి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోదర్, కృష్ణారావు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషి



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి బీజేపీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నాయకులు గోరకపూడి చిన్నయ్య దొర పేర్కొన్నారు. బుధవారం బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశం సామర్లకోట సంపంగితోటలో గల చక్రవర్తి అపార్ట్మెంట్ వద్ద నియోజకవర్గ ఇంచార్జ్ కొక్కిరిగడ్డ గంగరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ చాంబర్ మాజీ అధ్యక్షులు బీజేపీ నాయకులు గోరకపూడి చిన్నయ్యదొర హాజరై మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి అభ్యర్థిగా ప్రకటిం చిన పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ప్రతీ.ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా అంతా పర్యటించి రాజశేఖర్ విజయానికి తమ వంతు.కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సామర్లకోట పట్టణ బీజేపీ అధ్యక్షులు పుప్పాల నాగ గోవింద్, మండల అధ్యక్షులు పెంకే పుష్ప లత, పెద్దాపురం పట్టణ బీజేపీ అధ్యక్షులు బొలిశెట్టి రామ్.కుమార్, బీజేపీ నాయకులు పాలిక అప్పారావు పెంకే అరుణ్ కుమార్, దిమ్మల విజయ లక్ష్మి, ఒడిమాని శివ, చుక్కా వెంకటరమణ, పోబోలు వీర గణేష్ బీజేపీనాయకులు పాల్గొన్నారు.

## "డ్రోన్" వినియోగంపై 97 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రత్యేక శిక్షణ

కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులతో,ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి.అశోక్ కుమార్ సూచనలతో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలో పనిచేసే 97 మంది హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్స్‌కు డ్రోన్ వినియోగించడంపై రెండు రోజులు ప్రత్యేక శిక్షణను కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం గ్రౌండ్స్ నందు ఇప్పించారు.

బుధవారం శిక్షణ తీసుకున్నవారితో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడారు. త్వరలో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక డ్రోన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. డ్రోన్లను ట్రాఫిక్, శాంతి భద్రతలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, జాతరలు, పండగలు, ఉత్సవాలలోఉపయోగించనున్నట్లు మరియు గంజాయి, డ్రగ్స్, బహిరంగ మద్యపానము, జూదములు, నాటు సారాయి పట్టుకొనడములో ఉపయోగించనున్నట్లు తెల్పినారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో కొంతమందితో డ్రోన్ ఆపరేట్ చేయించి, వారి శిక్షణ సామర్థ్యమును పరిశీలించారు. డ్రోన్ ఆపరేషన్‌లో శిక్షణ పొందిన సిబ్బంది చక్కని ప్రతిభ కనబరిచారు. ఈశిక్షణ పొందినవారిని ఆయా స్టేషన్లలో డ్రోన్లు ఉపయోగించి డ్యూటీనిర్వహించుటకు ఉపయోగించనున్నారు.

## యువత క్రీడలలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

మొదటిపేజి తరువాయి

యువత క్రీడలలో రాణించి దేశంలోనే జిల్లాను ముందంజలో ఉంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంలో దుర్గారావు తల్లిదండ్రులు రామాయణం పల్లారావు, సాయి లక్ష్మి ఉన్నారు.

## సచివాలయాల సిబ్బంది విధులను పర్యవేక్షించాలి

మొదటిపేజి తరువాయి

పరిషత్ సీఈఓను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొన్ని మండలాల్లో సచివాలయాలకు కేటాయించిన విధులలో వెనుకబడివున్నాయని దీనికి సంబంధించిన యంపిడివోలు పర్యవేక్షణ చేసి టార్గెట్‌ను పూర్తిచేయ్యాలని ఆదేశించారు.ఈ సమీక్షలో జెడ్పి సిఈఓ కె.సుబ్బారావు,ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి వారి రథయాత్ర

మొదటిపేజి తరువాయి

మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజంత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం మంత్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు, ఆగిరపల్లి గ్రామాన్ని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అన్నారు,వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి,రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు. స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.

## మార్కెట్ యార్డులోనే కలెక్టరేట్ భవనాలు నిర్మించాలి..

మొదటిపేజి తరువాయి

హయాంలో జిల్లా కేంద్రంలో కలెక్టరేట్లు ఏర్పాటు చేయడం కోసం పర్మినెంట్ భవనాల కొరకు బైపాస్ రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డులో స్థలకేటాయింపుచేస్తూ జీవో నెం.124 ను జారీ చేశారని తెలిపారు. 20ఎకరాలు కేటాయించి రెవెన్యూకు కూడా బదలయించారని గుర్తుచేశారు. నేడు కానీ ప్రభుత్వ మారిన తర్వాత కలెక్టరేట్ స్థలం మార్పుపై మీడియాలో, సోషల్ మీడియాలో విస్తృతమైన ప్రచారం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. దీనిపై సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. ఈ విషయమై మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును కలిశామని చెప్పారు.కలెక్టరేట్ భీమవరంలోనే ఉంటుందని స్పష్టం చేశారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజలందరికీ అందుబాటులోనే ఉండాలని అన్నారు. వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు మాట్లాడుతూ కలెక్టరేట్ స్థల మార్పుపై ప్రజలను గందరగోళానికి గురయ్యేలా చేయొద్దని గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగానే కలెక్టరేట్ ను ఏర్పాటు చెయ్యాలని ఆయన కోరారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండేలాగ మార్కెట్ యార్డులోనే అనువైన స్థలమన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఆధారంగా సొంత భవనాలు నిర్మించడానికి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వారికి సభ్యులు చింతకాయల బాబురావు, పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు,సిపిఐ జిల్లా నాయకులు చల్లబోయిన రంగారావు, మల్లుల సీతారాం ప్రసాద్, ఎం సిపిఐ యూ నాయకులు కోలాబత్తుల మహంకాళి మరియు తదితరులు పాల్గొన్నారు.

# 1/70పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలి

**– గిరిజన చట్టాలను నీరుగార్చే పద్ధతులు మానుకోవాలి : సిపిఎం డిమాండ్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** 1/70 చట్టం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని గిరిజనులకు స్పష్టం చేయాలని, గిరిజనుల చట్టాలను నీరుగార్చే పద్ధతులను మానుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన నేడొక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీలో అభివృద్ధి జరగాలంటే 1/70 చట్టాన్ని సవరించాలని విశాఖపట్నంలో జరిగిన జాతీయ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ సందర్భంగా శాసనసభ స్పీకర్ గౌరవనీయులు అయ్యన్న పాత్రుడుగారు ప్రకటించడం బాధాకరమన్నారు. ఆదివాసీ భూములకు రక్షణ కల్పించే 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సింది పోయి సవరించాలని చెప్పడం ఆదివాసీల చట్టాలను నీరుగార్చే ప్రయత్నమేనని అన్నారు. ఈ ప్రకటన ఆదివాసీల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఈ ప్రతిపాదన కేవలం స్పీకర్‌గా రిచేనా లేక రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కూడా ఇదేనా అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతం రాజ్యాంగం 5వ షెడ్యూలు కిందకు వస్తుందని, దీన్ని ధిక్కరించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని. స్పష్టం చేశారు. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో పలు చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని, బినామీల పేరుతో గిరిజన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, గిరిజనులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల పోలీస్ స్టేషన్లలో గిరిజనులపై వందలాది కేసులు నమోదు అయ్యాయని, భూస్వాములపై ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడంఈపరిస్థితికి అద్దంపడుతోందన్నారు. తక్షణం ఇలాంటి ఆలోచనలను విరమించుకోవాలని, 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వినోద్ వర్మ పుట్టినరోజు వేడుకలు



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) అధ్యక్షులు కలిదిండి వినోద్ కుమార్ వర్మ పుట్టినరోజు వేడుకలు జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం వినోద్ వర్మ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కేకును జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి,మాజీ అధ్యక్షులు తాతజీ ఇతర నాయకుల దగ్గరుండి వినోద్ వర్మ చేత కట్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ బీజేవైఎం అధ్యక్షులుగా వినోద్ వర్మ పార్టీ కోసం ఎంతో కృషి చేశారని,మరిన్ని ఉన్నత పదవులు ఆయన అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బొంబాయి స్వీట్స్ బాపిరాజు, ఉండి అసెంబ్లీ కన్వీనర్ కోరా రామ్మూర్తి, పద్మ వర్మ,షేక్ మొహిద్దీన్, గోవర్ధన్ కుమార్,దివాకర్,గాంధీ రాజు,పుల్లాజి పలువురు బిజెపి యువమోర్చా, మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినోద్ వర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఒక నామినేషన్ దాఖలు

**– ఇంతవరకు మొత్తం 3 నామినేషన్లు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన గుండుమోలు బాలాజీ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఏలూరు కలెక్టరేట్లో తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి భీమడోలుకు చెందిన గుండుమోలు బాలాజీ ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అభ్యర్థి గుండుమోలు బాలాజీతో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు.

# కార్మిక వర్గాన్ని నష్టపరిచే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**– ఏఐటీయూసీ,సిఐటియు డిమాండ్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** కార్మికులను బానిసలుగా మార్చే 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ,సిఐటియుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,కంకిపాటి బుచ్చిబాబు,సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆర్ లింగరాజు డివిఎస్‌డి ప్రసాద్,మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం నుండే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కరోనా సమయంలో మోడీ ప్రభుత్వం మార్చివేసి వాటి స్థానంలో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన 5 లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ తో కార్మిక హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, లేకుంటే అన్ని రంగాల కార్మికుల ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు,పుప్పాల కన్నబాబు,భజంత్రీ శ్రీనివాసరావు, కెల్లా అప్పారావు, బరగడ పోతురాజు, చింతపల్లి కూర్మారావు,కరణం సురేష్,పెచ్చెట్టి నూకరాజు,యాదగిరి శ్రీనివాస్,ఎలగాడ శివకుమార్,కాకాని సుబ్బారావు,బి అప్పలకొండ,బి రాము,సిఐటియు నగర అధ్యక్ష,కార్యదర్శులు వివిఎన్ ప్రసాద్,కనకారావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య,జి రవి కిషోర్,జై.గోపి,అమర్ కుమార్,జాన్ బాబు,లోకేశ్వరి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్ వల్ల కార్పొరేట్ సంస్థలకే ప్రయోజనం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేవలం కార్పొరేట్ సంస్థల కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉన్నదని రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య ఆరోపించారు. బుధవారం జీలుగుమిల్లిలో జగదాంబ సెంటర్‌లో బడ్జెట్ ప్రతులను కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటనలో సీతారామయ్య పేర్కొంటూ కేంద్ర బడ్జెట్లో ప్రజల గురించి ఆలోచించిన దాఖలాలే లేవని అన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని బడ్జెట్లో వారికి కేటాయింపులు లేవని అన్నారు. కేంద్ర బడ్జెట్ కేవలం కార్పొరేట్ సంస్థల జేబులు నింపేందుకే అని ఆరోపించారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని,లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శేషగిరిరావు, దాసరి రామారావు, రైతు సంఘం మండల అధ్యక్షులు జానకిరామి రెడ్డి, గాంధీ, వెంకటలక్ష్మి, చిట్టి బొమ్మ కొండలరావు రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6,7 తేదీలలో గుడివాకలంక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు డి4 సెక్షన్ పరిధిలో ఉన్న భీమడోలు 132/33కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఏలూరు (వంగాయగూడెం) విద్యుత్ 132/33కెవి సబ్ స్టేషన్ వరకు గల టవర్ లైన్లో ఉన్న పాడైపోయిన వైరును కొత్త వైరుతో మార్చుట కొరకు 6వ తేదీ గురువారం,7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 6.30 గం.ల వరకు ఆ ఏరియా పరిధిలో గుడివాకలంక సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలైన తిమ్మారావుగూడెం, కే.డి. పురం, గుడివాకలంక, మొండికోడు, ప్రత్తికోళ్ళలంక, పైడిచింతపాడు, కొక్కిరాయిలంక, కోమటిలంక, పెద్దయగిరిమిల్లి, చిన్నయగిరిమిల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ తెలిపారు. చాటపర్రు, తిమ్మారావు గూడెం, కేడీపురంలో ఉన్న చాపల చెరువులకు కూడా విద్యుత్ అంతరాయం కలుగును కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ కృష్ణ చరణానంద భారతి స్వామితో అప్పల నాయుడు భేటీ



**పెదవేగి,మేజర్ న్యూస్:** ముందూరు గ్రామం, ముందూరు క్షేత్రంలో భారతీయ ధర్మ పరిషద్ జాతీయ మరియు కార్యనిర్వాహక కార్యాల యం, శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమంలో పీఠాధిపతులు, భారతీయ ధర్మ పరిషద్ జాతీయ అధ్యక్షులు అభినవ వివేకానంద పూజ్య శ్రీ శ్రీ శ్రీ కృష్ణ చరణానంద భారతీ స్వామిని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా స్వామి వారు రెడ్డి అప్పలనాయుడుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్వామిమాట్లాడుతూ రెడ్డి అప్పల నాయుడుకి ఏలూరు జిల్లా నుండి జోనల్ చైర్మన్‌గా రావడం శుభపరిణామం అని అన్నారు. ఏలూరు జనసేన పార్టీ ఇంచార్జీ గా,బడుగు బలహీన వర్గాల నాయకులు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ,ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా రెడ్డి అప్పల నాయుడు ముందు వరుసలో ఉంటారని తెలిపారు.రెడ్డి అప్పల నాయుడు చక్కటి హృదయం కలవారని, సామాన్యమైన కుటుంబం నుండి వచ్చి కూడా ప్రజల ప్రజానాడిని తెలుసుకుంటూ, ప్రజల్ని వివిధంగా ముందుకు తీసుకెళ్లాలి ,ఉన్నత విలువలు కలిగిన రాజకీయ దురంధరుడు,వారు ముందు ముందు కూడా చక్కటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# గాయ పడిన చిన్నారులను సంరక్షించి అక్కున చేర్చుకున్న జిల్లా కలెక్టర్

– ఏలూరు తీసుకువచ్చిన అధికారులు – వారి కోసం బ్యాంక్ అకౌంట్



ఏలూరు,మేజర్‌న్యూస్: గత ఆదివారం రోజున జంగారెడ్డిగూడెంలో చిన్నారులైన అన్న చెల్లెలను చిత్రహింసలు గురిచేసిన సంఘటనలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వెంటనే స్పందించి అందరిని అప్రమత్తం చేసి వారికి మంచి వైద్యం అందించేటట్టు చేసి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ చేసి చికిత్స అందించిన తర్వాత వారికి పూర్తిగా నయం అయిన తర్వాత బుధవారం డిశ్చార్జ్ చేశారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలుసుకుని వెంటనే మహిళాభివృద్ధి ,సంక్షేమశాఖ అధికారి శారద డిసిపిఓ సూర్యచక్రవేణిని హాస్పిటల్‌కి వెళ్లి అక్కడ నుండి ఆ పిల్లల్ని తీసుకువచ్చి సిడబ్ల్యుసి వారి ముందు హాజరు పరిచి జోనల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ యాక్ట్ ప్రకారము ఫాలో అవ్వాల్సిన ప్రొసీజర్ అంతా అనుసరించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారతాధికారి పి.శారద,జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్‌కి వెళ్లి ప్రొసీజర్లన్నీ కంప్లీట్ చేసి మెడికల్ గాను, పోలీసువారి ద్వారాను అవసరమైన డాక్యుమెంట్స్ అన్నీ తీసుకుని ఏలూరులోని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారిని కలవడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆ పిల్లల్లో మనోధైర్యాన్ని నింపి వారితో చాలాసేపు సంభాషించి, జరిగిన విషయం అంతా వివరంగా తెలుసుకున్నారు.పిల్లలు బాగాచదువుకోవాలన్నారు.పెద్దయ్యాక ఏమవుతా రని పిల్లలను కలెక్టర్ అడిగి తెలుసుకుని వారికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని,వారికి ఏది అవసరమైన అన్ని తానుగా చూస్తానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా ఈ సంఘటన తెలిసిన తర్వాత స్పందించిన హృదయాలను, ఫైనాన్షియల్‌గా సహాయం చేస్తామని చాలామంది ముందుకు రావడం జరిగిందని, దానికి కలెక్టర్ స్థానిక జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ద్వారా పిల్లలకు గార్డియన్‌గా పెట్టి బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేయడం జరిగింది. దానిలో ఇప్పటివరకు 5 వేలు చొప్పున ఒకరు, 20వేలు మరొకరు,1500 ఒకరు ఈ విధంగా ప్రతి ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు వస్తూ ఉన్నారు.

పిల్లలు భవిష్యత్తుకి అవసరమైన చదువుని అందించడానికి కలెక్టర్ బాధ్యత తీసుకుంటానని పిల్లలకు ఎప్పుడు ఏమి అవసరమైనా వెంటనే తనని సంప్రదించవచ్చని పిల్లలకి భరోసా కల్పించడం జరిగింది. పిల్లల్ని పెద్ద అయిన తర్వాత ఏమవుతారు అనగా ఉదయ్ రాహుల్ అయితే పోలీస్ అవుతానని రేణుక డాక్టర్ అవుతానని తెలియజేశారు .వారు ఇప్పటినుంచి బాగా యాక్టివ్ గా ఉండి పౌష్టికాహారం తీసుకుంటూ,బాగా చదువుకుంటే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అందరూ సహకరిస్తారని కలెక్టర్ అన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవేణి, జంగారెడ్డిగూడెం సిడిపిఓ బ్యూలా, జంగారెడ్డిగూడెం ఏరియా జి ఎం ఎస్ కె జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వీరికి ఆదివారం నుండి ఈరోజు వరకు కూడా దగ్గరుండి అమ్మల లాలించిన స్థానిక అంగన్వాడీ టీచర్ లీలారాణి తదితరులను కలెక్టర్ అభినందించారు.

# అత్యధిక యువశక్తి కలిగిన దేశం


– పర్యావరణ రక్షణకు వారి వంతు కృషి చేయాలి



కైకలూరు,మేజర్ న్యూస్, కేంద్ర యువజన విభాగం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం శ్రీ వైన్ కళాశాలలో ఏర్పాటుచేసిన జాతీయ సేవా శిబిరాన్ని శిబిరంలో కైకలూరు వైవిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. హరి ప్రసాద్ ముఖ్య ప్రసంగికులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా సంస్థ యువత ఎన్ ఎస్ ఎస్ సాధికారత అనే అంశాన్ని వివరిస్తూ భారతదేశము అత్యంత బలమైన శక్తివంతమైన అత్యధిక యువశక్తి కలిగిన దేశం, యువతే దేశానికి వెన్నెముకని యువతే సాధికారత సాధించాలంటే ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరాల్లో పాల్గొని తద్వారా చైతన్య పొందటం వలన అన్ని రకాల అభివృద్ధి సాధించడానికి యువత సంకల్పించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యమైన కమ్యూనిటీ సర్వీస్ పర్సనాలిటీ డెవలప్మెంట్, వ్యక్తిత్వ వికాసానికి ఎన్ ఎస్ ఎస్ ఎంతగా తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న 12 రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి అందరు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించు కోవాలని,భారతీయ సంస్కృతిలో ఉన్న లక్షమైనటువంటి భిన్నత్వంలో ఏకత్వం సాధనకు నేటి యువత నడుంబిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# నైపుణ్యం పెంపొందించుకొని అభివృద్ధి చెందాలి

– జెసి రాహుల్ కుమార్ రెడ్డి




నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: హస్తకళలలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రుస్తుంబాధలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ఈపిసిహెచ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్‌లో ఆరు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా హస్తకళల ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేసే స్థాయికి మహిళలు ఎదగాలి అన్నారు. చారిత్రాత్మక నేపధ్యం కలిగిన నరసాపురం లేసు అల్లికలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భౌగోళిక సూచికను అందించడం జరిగిందన్నారు.

ఈ గుర్తింపు ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో నరసాపురం లేసుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ రంగంలో ఉన్న 60వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను నాగతులసిరావు,తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, ఈపి సిహెసజ్ కమిటీ మెంబర్ కలవకొలను రామచంద్రుడు, కలవకొలను రాజీవ్ చంద్ర, అద్దగళ్ల బాబు, ఎస్.రాజేష్, ఎంపానల్డ్ డిజైనర్ డిసిహెచ్,ఐ ఎల్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ చినిమిల్లి దివాకర్, ట్రైనర్స్,లేస్ అల్లికల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల గొంతు పెద్దల సభలో వినిపిస్తా

– ఎమ్మెల్సీ అభ్యర్థి విష్ణు వర్షుల శ్రీనివాస్



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా, పట్టభద్రుల గొంతు పెద్దల సభలో వినిపించే విధంగా కృషి చేస్తానని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విష్ణువర్షుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. పెదతాడేపల్లి లోని గాయత్రి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. నిరుద్యోగ సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. కోస్టల్ కారిడార్ అభివృద్ధి చెందుతున్న ఆశించిన మేరకు కనిపించడం లేదు. ఉభయ గోదావరి చైతన్యవంతమైన పట్టభద్రులు ఉన్నారు. వారికి అవసరమైన ఆకాశాలు కల్పించడానికి కృషి చేస్తాను. పరిశ్రమలకు ప్రోత్సాహకాలం కల్పిస్తాను. గత ప్రభుత్వం వచ్చిన సమయంలో తొలి దశలో మాత్రమే ఇన్సెంటు విడుదల చేశారు. తరువాత నాలుగు సంవత్సరాలలో ఇన్సెంటు మాట ఎత్తనే లేదు. పరిశ్రమల ప్రోత్సాహాలు అందిస్తే అవి నిలదొక్కుకోవడం తోపాటు మరిన్ని కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంకా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో బుద్ధవరపు వెంకట సుబ్బారావు, విష్ణు వర్షుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి పరామర్శ



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని రాళ్ల కుంట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తాండ్ర కృష్ణ ప్రసాద్ తల్లి సరోజినీ దేవి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకాసత్యనారాయణ,మాజీఎంపీపీ యేపూరి దాలయ్య,రాళ్ల కుంట సర్పంచ్ కోటగిరి రమాదేవి వేణు,వాసిరెడ్డి చినబాబు,నాదెళ్లవేణు,తానిగడప రామకృష్ణ,నాదెళ్ల వెంకటేశ్వరరావు, మట్టపర్తి రూపేష్ కుమార్,చవటపల్లి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



పెదవేగి,మేజర్ న్యూస్ : గ్రామాల్లో నిరుపేదలకు మెరుగైన సేవలు అందించటమే కోటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించగా, సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యా వైద్య ప్రమాణాలు అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.పేద వర్గాలకు చెందిన ప్రజలకు ఎన్టీయార్ వైద్యసేవ ద్వారా చికిత్స అందించడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సైతం ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే చింతమనేని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరులో కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం

**– రైతు,కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నిరసన**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కాకులను కొట్టి గెద్దలకు పెట్టిన చందంగా కార్మికులు, రైతాంగంపై భారాలు వేసి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే బడ్జెట్‌గా ఉందంటూ సిఐటియు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఏలూరులోని వసంత మహల్ సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేశారు. కార్మిక,రైతాంగ వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసించండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో నూటికి 70శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,వీరికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కేవలం 2.51శాతం రూ.1,71,437 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎరువుల సబ్సిడీలో రూ.3,412 కోట్లు కోత విధించారని విమర్శించారు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల గురించి ప్రస్తావనే లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలకు సంబంధించి బడ్జెట్‌లో వాటి జాడేలేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి,విద్య,వైద్య రంగాలకు భారీగా నిధులు కోత పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,396 కోట్లు కేటాయించారని, నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి ప్రస్తావనే లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బి. సోమయ్య,వివిఎన్ ప్రసాద్, వైయస్ కనకారావు,జె.గోపి, గొట్టాపు రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది శ్రీధర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముదునూరి



**నరసాపురం,మేజర్ న్యూస్:** స్థానిక 31వార్డు జవదాల పేటకు చెందిన ప్రముఖ న్యాయవాది,దళిత నాయకులు సోడ దాసి శ్రీధర్ తల్లి శాంతమ్మ ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు బుధవారం జవదాల పేటలోని శాంతమ్మ గృహం వద్దకు వెళ్ళి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, డిసిసిబి మాజీ డైరెక్టర్ జాన్ కెనడి, 30 వ వార్డు కౌన్సిలర్ అడిదెల శరత్,, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాకిలేటి ఆనంద్ కుమార్(మధు) సరిపల్లి ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు, వైసిపి సీనియర్ నాయకులు నల్లిమిల్లి జోసెఫ్,సరిపల్లి గ్రామ వైసిపి అధ్యక్షులు గమ్మిడి మధుబాబు,వైసిపి సీనియర్ నాయకులు నేల రవికుమార్,మైల బత్తుల నరేష్, దొంగ మురళి, వద్దనపు యేసు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇంచార్జి గుడాల గోపి పరామర్శ



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** మండలంలో అడవిపాలెం గ్రామం గుడాల త్రిమూర్తులు అనారోగ్యానికి గురయ్యారు, విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి త్రిమూర్తులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు మాజీ డీసీఎంఎస్ చెర్మన్ యడ్ల తాతజీలు ఈ కార్యక్రమంలో తోట రామకృష్ణ ,బుంగ జయరాజు,సిర్రా నాగరాజు, దొంగ సుబ్బారావు, ఉన్నమట్ల నరేష్ ,పితాని బోసు , విస్సా అప్పారావు,గంజి నరసింహారావు, బోలిశెట్టి గణపతి, కండవల్లి బాబురావు,చెన్ను విజయ్ ,జోగాడ ఉమామహేశ్వరావు ,పాలపర్తి కృపనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురంలో జాతీయ సమైక్యతా ర్యాలీ



**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో రాజు**



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరం లో మూడవ రోజైన బుధవారం జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ' వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తమ రాష్ట్రాల కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ ర్యాలీచేయడం, ప్రజలలో ఇతర రాష్ట్రాల కట్టుబాట్లను చూసే విధంగా ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు ప్రతి రాష్ట్రంలోనూ నిర్వహిస్తున్నట్లుగా డైరెక్టర్ రామకృష్ణ చెప్పడం చాలా సంతోషంగా ఉందని, తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఇతర రాష్ట్రాల వేషభాషలు ఏ విధంగా ఉంటాయో అనేదాన్ని నరసాపురం ప్రజలకు తెలియజేసే విధంగా ఈ ర్యాలీ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు,కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, గవర్నమెంట్ బడి సభ్యులు గుడివాడ సాయి రాధాకృష్ణ, రెడ్డప్ప ధవేజి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు,డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చింతా సోమేశ్వరి,ఎస్.యాకోబు,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన




**నరసాపురం, మేజర్ న్యూస్ :** కార్మిక,ఉద్యోగ హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బుధవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు,జిల్లా ఉపాధ్యక్షులు తెలగం చెట్టి సత్యనారాయణలు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం ముందు నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం దేశంలో కార్మిక వర్గానికి కొద్దిపాటిగా ఉన్న హక్కులను కుదింపు చేసి వాటిని బలహీనపరిచి వారికి అన్యాయం చేస్తూ నూతన లేబర్ కోడ్ లను తీసుకురావటానికి ముఖ్య ఉద్దేశం సరళీకరణ విధానంలో భాగంగానే కార్మిక చట్టాల అడ్డును తొలగిస్తూ కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ బద్రి, పున్నమి అప్పలనాయుడు, కోడి లక్ష్మణ్, వాసా రామలింగం,పొన్నాడ మల్లేష్, బొడసింగ్ అప్పారావు,జి రాజేశ్వరి, జి విజయలక్ష్మి,ఏ ఆదిలక్ష్మి,నిర్మల కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విప్ శ్రీనివాస్‌తో ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణ ఇన్చార్జ్, వుడా చైర్మన్ ప్రవీణ్ భేటీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉభయగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణ ఇన్చార్జ్, వుడా చైర్మన్ ప్రవీణ్ వేణుగోపాల్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని కూటమి నాయకులకి కార్యకర్తలకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి పాలూరి వెంకటేశ్వరరావు, పరిమి రవికుమార్, వాడపల్లి సుబ్బరాజు, ఏరుబండి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రామికులపై మోదీ ప్రభుత్వం యుద్ధం : సిఐటియు




పెనుగొండ,మేజర్ న్యూస్: కార్మికుల పని పరిస్థితులు మార్చడం ద్వారా శ్రామికులపై బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చి దోపిడీని తీవ్రతరం చేయాలని నిర్ణయించిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ పెనుగొండ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్ లోను,బయట ఎటువంటి చర్చ జరగకుండా 2019లో వేతనాల కోడ్ను, 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేసుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, బిల్డింగ్, వివో ఏలు,స్కూలు ఆయాలు,మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు నాగిశెట్టి గంగారావు,ఆవుల శ్రీనివాసరావు, కానూరి తులసి, కంకిపాటి లక్ష్మీ కుమారి, ఐకెపి శేషారత్నం, ఆశా దుర్గ, స్కూల్ ఆయా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన




**కైకలూరు,మేజర్ న్యూస్ :** నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు, మత్స్యశాఖ ఆధ్వర్యములో ఆక్వా ఇన్సూరెన్స్ పై కైకలూరు, సీతారామ ఫంక్షన్ హాలు ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ఫిష్ – ఫార్మర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటరామరాజు, మాజీ ప్రెసిడెంట్ ముదునూరి సీతారామ రాజు పలువురు రైతులు పాల్గొన్నారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు సీనియర్ ఎగ్జిక్యూటివ్ సుష్మా, జిల్లా మత్స్యశాఖ అధికారి కె.ఎస్.వి.నాగ లింగ చార్యులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్ రాహుల్ సుజిత్ పాల్గొని ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ్ యోజన పథకంలో భాగంగా ఆక్వా రైతులు తమ చెరువులను ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని, వారికి మొదటిసారి ప్రోత్సాహకముగా హెక్టారుకు 25 వేల రూపాయలు మించకుండా ఒక్కొక్క రైతుకి నాలుగు హెక్టార్లు వరకు లక్ష రూపాయల వరకు గరిష్టంగా ఎస్సీ,ఎస్టీ,మహిళా రైతులకు 50 శాతం వరకు ప్రీమియంతో రాయితీని పొందవచ్చునని వివరించారు. ఇన్సూరెన్స్ విషయంపై ఐదు ఇన్సూరెన్స్ కంపెనీ లు తమ విధానాలతో ముందుకు వచ్చారని రైతులు తమకి అనుకూలమైన కంపెనీ ద్వార ఇన్సూరెన్స్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ నరసయ్య,మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్. గణపతి , సిబ్బంది ప్రముఖ రైతు చదలవాడ శేషగిరి రావు , అంద్రాజు శ్రీనివాసరావు , త్రినాదరాజు,ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కైకలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్.ఐ లు, వెంకట్ ,శ్రీనివాస్ వారి సిబ్బందితో నేర నియంత్రణ కొరకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ ను క్రమబద్రికరిస్తున్న కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్నటువంటి వ్యక్తులను గమనించి వారిపై జరిమానా విధించకుండా వారి చే ఎటువంటి ప్రమాదాలు జరగకూడదని హెల్మెట్లను కొనుగోలు చేయించి హెల్మెట్ లను ఉపయోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ద్విచక్ర వాహనం దారులు వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ఏదైనా జరగరాని అనర్థం జరిగిన సమయంలో ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడగలుగుతుందని అలాగే కారులో ప్రయాణం చేసేటువంటి వారు సీటు బెల్టు ధరించిన సమయంలో ఆపదలు కలగకుండా ఉంటాయని తెలియచేశారు. టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఎస్.ఐలు వెంకట్ కుమార్,ఆర్.శ్రీనివాస్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కునూర్‌లో ఆర్అండ్ఆర్ ప్రజా వేదిక



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుకునూర్ మండలంలో కొన్ని గ్రామాలు పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలుగా గతంలో అధికారులు ప్రకటించరన్నారు. అటువంటి గ్రామాల్లో ఆర్ అండ్ ఆర్ సమస్యలు పై దరఖాస్తులు పెట్టుకోవడానికి బుధవారంతహసీల్దార్ వారి కార్యలయంలో ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్ ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం ఈ ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని ఆర్ అండ్ ఆర్ సమస్యల కు సంబం దించిన అన్ని దరఖాస్తులు తీసుకుంటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు ఎంపీడీఓ నరసింహారావు కూటమి నాయకులు ములిశెట్టి నాగు, ములిశెట్టి యుగంధర్,వెంకన్నబాబు,కోటగిరి సత్యనారా యణ పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా తీసుకోవలసిన చర్యలపై సమాచారాన్ని అందించాలని సీఐఐ బృందాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. జిల్లాలో వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల కారణాలు, నష్టాల తీవ్రత తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యలు,తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) బృంద సభ్యులు ముందుగా స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ వెట్రిసెల్వి ని కలిసి చర్చించారు.

జిల్లాలో వాతావరణంలో కలిగే మార్పులు, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, నీటి నిర్వహణ,ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ప్రదేశాలు,కలిగే నష్టాలు,తదితర అంశాలపై కలెక్టర్ బృంద సభ్యులతో చర్చించారు. తదితర విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఉప్పుటేరు ముఖ్యద్వారం వద్ద వరదనీరు విడుదల సామర్థ్యం తగ్గడంతో కొల్లేరు ప్రాంతం ముంపునకు గురవుతుందని, అదేవిధంగా కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాలలో గోదావరి వరద కారణంగా పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పంటలు బాగా దెబ్బతింటున్నాయని, ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని, నష్ట తీవ్రతను తగ్గించే విధంగా సూచనలు చేయాలని బృంద సభ్యులను కోరారు. న్యూఢిల్లీ సీఐఐ సెబిర్ కన్సల్టెంట్ డా.ఎస్. స్వాతి, డిప్యూటీ డైరెక్టర్ జెస్సే ఏ.ఇనపర్తి, జిసిఆర్ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆహార గిడ్డంగిని పరిశీలించిన ఆర్డీవో రాజు



**నరసాపురం,మేజర్ న్యూస్:** పాలకొల్లు రోడ్డులోని నరసాపురం మండల లెవెల్ ఎమ్మెయల్ యస్ పాయింటులో నిత్యవసర పంపిణీకి సంబంధించిన ఆహార గిడ్డంగిని రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లైస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం నందనరావు తదితరులు పాల్గొన్నారు.

## 8 వరకు గీత కులాల మద్యం షాపులకు దరఖాస్తులు : ఎక్సైజ్ సీఐ రాంబాబు



నర్సాపురం, మేజర్ న్యూస్: నరసాపురం నియోజకవర్గంలో గీత కులాలకు వారికోసం కేటా యించిన మూడు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకు నేందుకు ఈనెల 8వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎక్సైజ్ సీఐ రాంబాబు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వాస్తవంగా బుధవారం సాయంత్రంతో ముగియవలసిన దరఖాస్తులను ఎనిమిదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈనెల 10న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీసి షాపులు కేటా ఇస్తారన్నారు. నరసాపురం పట్టణంలో ఒక షాపు, మొగల్తూరులో ఒకటి, నరసాపురం మండలంలో ఒకటి కేటా యించినట్లు తెలిపారు. రెండు లక్షలు డిపాజిట్ గా చెల్లించాలని, ప్రభుత్వానికి చెల్లించవలసిన దానిలో 50శాతం రాయితీతో ఎంపికైన వారికి షాపులు కేటా ఇస్తారని సీఐ తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్, కార్యాలయ పనివేళల్లో అందజేయవ చ్చునని, దరఖాస్తుదారుడు ఈ జిల్లా నివాసి అయి ఉండాలని, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. ఇప్పటివరకు మూడు షాపులకు ఒక్కొక్క దరఖాస్తు వచ్చినట్లు సిఐ రాంబాబు తెలిపారు.

## వాహనాల తనిఖీలు - 92 కేసులు నమోదు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు సహాయ వాహన తనిఖీ అధికారులు బుధవారం కొత్తబస్టాండ్, సి.ఆర్.రెడ్డి కళాశాల సమీపాల్లో ద్విచక్ర వాహనదారుల వాహన పత్రాలను డ్రైవింగ్ లైసెన్స్ తదితర 92 వాహనాలకు పైగా కేసులు నమోదు చేశారు. ఇందులో హెల్మెట్ ధరించని వారిపై, డ్రైవింగ్ సమయంలో సెల్ మాట్లాడుతున్న,ట్రిపుల్ రైడింగ్ మరియు వాహన భీమా పత్రాలు లేని కేసులు కూడా ఉన్నాయి. అనంతరం ఈ తనిఖీల్లో సహాయ వాహన తనిఖీ అధికారులు అజ్మీరా బద్దు,ఎన్.నెహ్రూ, వి.ఎల్.కళ్యాణి, ఎం.డి.జమీర్, పి.నరేంద్రబాబు, డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

## 8వరకు గీత కులాలు కొరకు మద్యం షాపులు దరఖాస్తు గడువు పెంపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ,ఏలూరు జిల్లా పరిధిలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపులకు , వీటికి సంబందించిన దరఖాస్తు తేదీని పొడిగించడం జరిగిందని, దరఖాస్తులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్,ఆఫ్లైన్ లో స్వీకరించబ డతాయని జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ శాఖ అధికారి అవులయ్య తెలిపారు. సంబంధిత షాపుల కేటాయింపులు 10 వ తేదీ ఉదయం 9 గం.లకు లకు ఏలూరు చలసాని గార్డెన్స్ మినీ బైపాస్‌నందు డ్రా తీయబడునని తెలిపారు.

# 'సూర్య' వార్తకు స్పందించిన అధికారులు





ఇరగవరం,మేజర్ న్యూస్ : చెత్త చేదారాలు రోడ్డు ఇరువైపులా వేస్తూ పర్యావరణాన్ని కలుషితం చేయడంతో 'అధికారులూ..ఏమిటీ చెత్తపనులు...? శీర్షికన సూర్య దినపత్రికలో వెలువడిన వార్తకు ఎట్టకేలకు అధికారులు స్పందించారు. మండల కేంద్రమైన ఇరగవరంలో దొమ్మరు లంకలకోడేరు రోడ్డుకు అనుకుని ఉన్న త్రాగునీరు,సాగునీటిని అందించే గోంతేరు ప్రధాన కాలువ ఈ కాలువలో వేస్తున్న చెత్తను పంచాయతీ అధికారులు ఎట్టకేలకు ఎత్తి వేయించారు.దీర్ఘకాలికంగా మండలంలోని పలు గ్రామాల్లో డంపింగ్ యార్డులు ఉన్నా వాటిని సక్రమంగా వినియోగించకుండా రోడ్ల ఇరువైపులా చెత్త వేస్తున్నది తెలిసిందే. దీనికిగల కారణాలు పంచాయతీ అధికారులను వివరణ కోరినా ఏ ఒక్కరూ సరియైన బదులు ఇవ్వలేదు. కొంతమంది ప్రత్యామ్నాయంగా రోడ్ల ఇరువైపులా తీసి మరోచోట వేశారు. మండల కేంద్రమైన ఇరగవరంలో మరీ ఘోరం ఏకంగా రోడ్డు ప్రక్కనే గోంతేరు డ్రైన్లోచెత్తను వేశారు. దీనిపై పలు పత్రికల్లో కదనాలు వెలువడిన మిన్నకున్నారు. దీనివలన పరిసరాలు అశుభ్రం అవడమే కాకుండా త్రాగునీరు కలుషితమతున్నాయనే ధ్యాసే మరిచిపోయారు. సమస్త జీవానికి నీరే ప్రాణదారం దానిని కలుషితం చేస్తే భవితరాలు పెనుప్రమాదంలో పడతాయనే భావనకుడా అధికారుల్లో లేకపోవడం విమర్శలకు దారితిస్తుంది. ప్రజాశ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేయవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాక్షేమం గాలికి వదిలేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

## లక్ష్మణేశ్వరం, సార్వా గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణే శ్వరం సారవ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ అనిల్ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు అధిక మొత్తంలో పురుగుమందులు వాడుతున్నారు అవసరానికి తగ్గట్లుగానే పురుగుమందులను వాడాలని సూచించారు. ప్రొఫెనోపాస్, క్లోరో 50 ఇ సి వాడవద్దని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ అధికారి ఎం సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ డ్రోన్ ల అవశ్యకత గురించి వివరించారు. డ్రోన్లతో పురుగు మందులు పిచికారి చేయడం వల్ల ఖర్చు ఆదా అవుతుందని అలాగే కూలీల కొరత తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ,వీ ఏ ఏ లక్ష్మీకాంతం,పరసా మురళీ కృష్ణ,మల్లుల రామ కృష్ణ,జాలెం బాబూజీ,దివి నాగ రవీంద్ర ప్రసాద్, పరస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీన వట్లూరు ఇంజినీరింగ్ కళాశాల వద్ద వాహన తనిఖీలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** వట్లూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద శుక్రవారం ప్రత్యేకించి ద్విచక్ర హెల్మెట్ను ధరించకుండా ద్విచక్ర వాహనాలపై కళాశాలలోని ప్రవేసించే విద్యార్థులపై అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేని విద్యార్థులపై తనిఖీలు జరుపుతామని ఉప రవాణా కమిషనరు షేక్.కరీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. 7న వట్లూరు రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అన్ని ద్విచక్ర వాహనాలను తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కావున తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలన్నారు.

## 7 రోజుల్లోగా రుద్రమకోట ఎస్‌జిటి శ్రీనివాస రావు డిఇఓని కలవాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** మల్లం శ్రీనివాస రావు, యస్ జి టి ఎంపీపీఎస్, రుద్రమకోట, వేలేరుపాడు మండలం నందు పనిచేయుచు విధులకు గైర్హాజరయ్యారు. 2024 ఎప్రిల్ 8న నుండి నేటి వరకు హాజరు కాకపోవుట ఉపాధ్యాయుడు వివరాలు ఆయన ఎక్కడ ఉన్నది,ఏం చేస్తున్నది ఎవరికీ తెలియడం లేదని పలు ప్రయత్నాలు చేసిన అప్పటికి వారి ఆచూకీ తెలుసుకొనుటకు సాధ్యపడలేదని మండల విద్యాశాఖాధికారి, వేలేరుపాడు వారు తెలియచేశారు.

ఆయన రిపోర్ట్ అనుసరించి మల్లం శ్రీనివాసరావు యస్ జి టికి 2024 సెప్టెంబర్ 29 తేదీ న షోకాస్ నోటీసు జారీ చేయుట జరిగింది' కానీ, ఇది వారు తీసుకున్నప్పటికకీ ఇంతవరకు వివరణ ఈ కార్యాలయంనకు సమర్పించి ఉండలేదు. మల్లం శ్రీనివాస రావు,యస్ జి టి అనువారికి తెలియచేయునది ఏమనగా మీరు విధులకు గైర్హాజరు అయ్యారు.ఎపిసిఎస్ సిసి(ఎ) రూల్స్ 991(×) ప్రకారం అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారని,వీరి ఆచూకీ తెలియదని కావున ఈ ప్రకటన విడుదలైన ఏడు రోజులలోగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏలూరు నందు వ్యక్తిగతంగా రిపోర్ట్ చేయాలని నిర్ణీత గడువులోగా వారు అలా చేయుటలో విఫలమైతే ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా వారిని సేవల నుండి తొలగించ బడతారని జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమైన ప్రాంతాలలో అవగాహన కల్పించిన మహిళా రక్షక దళం



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా ఎస్సై కాంతిప్రియ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా అభయ మహిళా రక్షక దళ సభ్యులు బస్టాండ్లు రైల్వే స్టేషన్ అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో గస్తీలు నిర్వహించారు. బాలికలు, మహిళలు, వృద్ధుల రక్షణ కొరకు జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 9550351100 గురించి అభయ మహిళా రక్షక దళ సభ్యులు ప్రజలకు వివరించారు. వివిధ ప్రాంతాలలో సైబర్ నేరాల నివారణ కొరకు జాబు ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్స్, ఏపీకే యాప్‌ల ద్వారా జరిగే మోసాల గురించి ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు దృశ్య రూపంలో అభయ రక్షక మహిళా దళ సభ్యులు అవగాహనను కల్పించారు. సోషల్ మీడియా ద్వారా వెలువడే ముప్పులపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు లేదా మెసేజ్‌లు ఓపెన్ చేయకూడదని సూచించారు. అత్యవసర సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ డయల్ 112 సేవల గురించి వివరించారు. ఎమర్జెన్సీ సమయాల్లో పోలీస్ సాయాన్ని ఎంత త్వరగా అందించగలమో వివరించారు. బాల్య వివాహాలు చేసేవారిపై తక్షణ చర్యలు తీసుకోవడం కోసం 1098 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనవారు 1930 నంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ సహాయం అందుతుందని వివరించారు.

## వృద్ధాశ్రమంలో కలిదిండి వినోద్ వర్మ జన్మదిన వేడుకలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** భారతీయ యువ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ జన్మదిన వేడుకలను,విశ్వ మానవ వేదిక వృద్ధాశ్రమం నందు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్,ఆకుల లీల కృష్ణ,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గవర పవన్ నాయుడు,మల్లవోలు సురేష్, గోవర్ధన్, సాయి,గోపాలకృష్ణ,రాజ్ తదితరులు పాల్గొన్నారు,

## జాగృతి పోటీల్లో విజేతలుగా పెనుగొండ భాష్యం విద్యార్థులు





పెనుగొండ,మేజర్ న్యూస్: స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో "రామకృష్ణ మఠం అండ్ రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం వారి జాగృతి సాంస్కృతిక పోటీ పరీక్ష"కు తమ పాఠశాలకు చెందిన ఐదో తరగతి నుండి 8వ తరగతి వరకు పలువురు విద్యార్థులు హాజరై ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారని, విజేతలకు రామకృష్ణ మిషన్ వారు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండడం కొరకు భారత జాతిని జాగృతపరిచి, యువతను ప్రేరేపించిన యువజన నాయకుడు స్వామి వివేకానంద జీవిత చరిత్రను పుస్తక రూపంలో విద్యార్థులకు బహుమతులుగా అందజేశారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వెస్ట్ జోన్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి ,చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ ,ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 29కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేయడం అన్యాయం

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం రాకముందు నుండి కార్మికవర్గం సాధించుకున్న 29కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేయడం అన్యామని సి.ఐ.టీ.యూ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ పేర్కొంది. దీనిపై బుధవారం నిరసన,వ్యతిరేక ర్యాలీ నిర్వహించినట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. కోవిడ్ కాలంలో పార్లమెంట్లోను, ఇతర ఏవిధమైన కమిటీలు వేయకుండా 2019లో వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామజిక భద్రత, వృత్తి భద్రత, ఆరోగ్యభద్రత, పని పరిస్థితుల కోడ్ లను రద్దుచేస్తూ ఆమోది ంచడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. దీనిని మోదీ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏసమయంలోనైనా ఉత్తర్వులు ఇస్తామని ప్రి బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం బాధాకరం అన్నారు. లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికవర్గానికి ఉన్న కొన్ని హక్కులను కుదించడం సరికాదన్నారు దీనిపై కార్మికనాయకులంత వ్యతిరేకించిన దృష్టిసరించకపోవడం శోచనియమన్నారు.

# గత పదేళ్లలో పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి రూ.371.21 కోట్లు

**- ఎంపీ పుట్టా మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి షెకావత్**



**ఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వదేశ్ దర్శన్ పథకం కింద గడిచిన పదేళ్లలో కాకినాడ హోప్ ఐలాండ్, కోరింగా వన్యప్రాణుల అభయారణ్యం, పాసర్లపూడి, అదూరు, ఎస్. యానం, కోటిపల్లికి రూ.67.83 కోట్లు, నెల్లూరు పులికాట్ సరస్సు, ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్, నేలపట్టు, కొత్త కోడూరు, మైపాడు, ఇస్కపల్లి రామతీర్థంకు రూ.49.55 కోట్లు, శాలిహుండం, బావికొండ, బొజ్జన కొండ, అమరావతికి రూ.35.24 కోట్లు, స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద బొర్రా గుహలకు రూ.29.87 కోట్లు, ప్రసాద్ పథకం కింద అమ రావతిలో యాత్రికుల సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం రూ.27.77 కోట్లు, శ్రీశైలం ఆలయం అభివృద్ధికి రూ.43.08 కోట్లు, శ్రీ వరాహ లక్ష్మీనర సింహస్వామి ఆలయం అభివృద్ధికి రూ.54.04 కోట్లు, అన్నవరంలో పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనకు రూ.25.33 కోట్లు, విశాఖపట్నం వాడరేవు ఔటర్ హార్బర్‌లోని ఛానల్ డెత్ ప్రాంతంలో క్రూఈజ్, కోస్టల్ కార్గో టెర్మినల్ నిర్మాణానికి రూ.38.50 కోట్లు చొప్పున మొత్తం రూ.371.21 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి బదులిచ్చారు.

# రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రత్నయ్య సేవలు చిరస్మరణీయం

**ఏపీ యునైటెడ్ లాయర్స్ ఫ్రంట్ చైర్మన్ రోనాల్డ్ రాజు నివాళులు**



**ఏలూరు, మేజర్ న్యూస్:** రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పొనుకుమాటి రత్నయ్య సేవలు చిరస్మరణీయమని ఏపీ యునైటెడ్ లాయర్స్ ఫ్రంట్ చైర్మన్ గొట్టుముక్కల రోనాల్ రాజు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రత్నయ్య కత్తుల రత్తయ్య గా ప్రసిద్ధి చెందారని, పోలీసు శాఖలో ఆయన చేసిన సేవలు, సంస్కరణలు, నేర పరిశోధనలో అవలంబించిన విధానాలు, చట్టాన్ని గౌరవిస్తూ, ఎవరికీ తలవంచకుండా సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ గా పనిచేశారని వివరించారు. రత్నయ్య నేటితరం పోలీసులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆనాడు ఏలూరులోని పవర్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో రౌడీలకు, దొంగలకు, అల్లరి చిల్లరగా తిరిగే వ్యక్తులకు, అక్రమార్కులకు సింహ స్వప్నంగా నిలిచారని, నేరాల నియంత్రణకు విశేషంగా కృషి చేశారని, అందుకే ఆయన కత్తుల రత్తయ్య గా ప్రసిద్ధి చెందారని తెలిపారు. . రత్నయ్య సేవలను గుర్తించి ఆనాటి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ గోల్డ్ మెడల్ తో సత్కరించిందని రోనాల్డ్ రాజు వివరించారు. జిల్లాలో లింగపాలెం, తదితర అనేక పోలీస్ స్టేషన్లలో ఆయన వివిధ హోదాలలో సేవలందించి అడిషనల్ ఎస్పీ ఎస్పీగా రిటైర్ అయ్యారని అన్నారు. పోలీసు శాఖ ద్వారా 142 అవార్డులు అందుకు న్నారని తెలిపారు. పలువురు యువకులను ప్రోత్సహించి పోలీసు శాఖలో చేరే విధంగా ఆయన కృషి చేశారని తెలిపారు. అంతేకాకుండా రత్నయ్య క్రైస్తవ సంఘాల నాయకులుగా ఎంతో విలువైన సేవలు అందించారని తెలిపారు. క్రైస్తవులకు తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని రుణాల్ రాజు నివాళులర్పించారు.

# 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు

# నులిపురుగుల నివారణ మాత్రలు





**- తప్పక ఇప్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**

**భీమవరం,మేజర్ న్యూస్ :** బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 'ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవంపై" వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించి తగు ఆదేశాలను జారీచేశారు. జిల్లాలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలలో నులిపురుగుల నివారణకు ఈ నెల 10న ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి, కళాశాలల విద్యార్థులకు, బడి బయట ఉన్న పిల్లలకు కూడా ఇప్పించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు.

ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. జిల్లాలో 1 నుండి 19 వయస్సు కలిగిన పిల్లలు అంగన్వాడి సెంటర్లు 1,617, అన్ని యాజమాన్యాల క్రింద నడపబడుచున్న పాఠశాలలు 1,894,సాంకేతిక విద్యాసంస్థలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు 165, అంగన్వాడిలో చేరని,బడి బయట బాలలు 1,309 మొత్తం సుమారు 3,61,272 మంది బాలబాలికలందరికీ ఈ నెల 10న నిర్దేశిత మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇప్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ,వార్డెన్లను ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 10న ఏకారణం చేతైనా మాత్రలు వేసుకోని పిల్లలు మిగిలిపోతే అటువంటి వారందరికీ కూడా మాప్ అప్ కార్యక్రమాల ద్వారా ఫిబ్రవరి 17న పంపిణీ చేయాలని, ఏ ఒక్కరూ మాత్రలు మిస్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల సురక్ష కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.కీర్తి కిరణ్, నరసాపురం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్వరూప్, డిఇఓ ఇ.నారాయణ, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ ఏ.అనంతలక్ష్మి, పిహెచ్సిల వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో విద్యార్థినీల వద్ద టీచర్లు ఉండాలి : ఐటీడీఏ పీవో



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** రాత్రిసమయంలో చదువుకుం టున్న విద్యార్థినిలు వద్ద ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ సూచించారు. మండలంలోని లంకలపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై విద్యార్థినిలను అడిగి తెలుసు కున్నారు. రాత్రి సమయంలో చదువుకుంటున్న విద్యార్థినిల వద్ద ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు.

గత ఏడాది పదవ తరగతి విద్యార్థినిలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసినందుకు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ ఏడాది కూడా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

## మృతి చెందిన విల్సన్ కుటుంబాన్ని పరామర్శించిన డీజీపీ సునీల్ కుమార్



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నరసాపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దూబా విల్సన్ కుటుంబ సభ్యులను డీజీపీ పీవీ సునీల్ కుమార్ పరామర్శించారు.
ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు కూడా అయిన పీవీ సునీల్ కుమార్. ఆయన వెంట పెద్ద సంఖ్యలో అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్‌దారుల్లో ఆనందం నింపేందుకు కూటమి ప్రభుత్వం కృషి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పెన్షన్‌దారుల్లో ఆనందం నింపేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానిం చారు. అదేస్ఫూర్తితో ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్ పెంపు హామీని అమలు చేసి చూపించామన్న ఆయన ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ చేస్తూ రికార్డు సృష్టిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బుధవారం తమ సమస్యలను విన్నవించేందుకు ప్రజలు పోటెత్తారు.

ఈక్రమంలో కొందరు వృద్ధులు తమ పెన్షన్ విషయంలో ఉన్నసమస్యలను తెలుపగా,మరికొందరు సొంతింటి కల సాకారం చేయాలని విన్నవించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా సూపర్ సిక్స్ హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇందులో భాగం గానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాబట్టేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్‌లు విశేష కృషిచేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.